శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వేమిరెడ్డి దంపతుల ఆద్వర్యంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్న వైసిపి నేతలు



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో వైసిపి నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి వంద మంది నాయకులు,కార్యకర్తలతో టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్ది వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో టిడిపిలో చేరారు. అలాగే నాగమాంబాపురం గ్రామం నుండి కూడా సుమారు 100 వంది పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ప్రశాంతిరెడ్డిలు మాట్లాడుతు టిడిపిలో ఉన్న పాతనాయకులు,కొత్తనాయకులు అందరు ఐకమత్యంతో పార్టీ విజయానికి కృషి చేయాలని వారు కోరారు. కేంద్రంలో ఉన్న ఎన్‌డిఎలో మనం భాగస్వాములం, కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్టానికి నిధుల వరద వస్తుంది.ప్రతి ఇంటిని అభివృద్ది తలుపు తడుతుందని అన్నారు. నాయకులు,కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేసి మంచి మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి టిడిపి నాయకులు మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య , బత్తల హరికృష్ణా , వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వల్లూరు రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు టెంకాయల సుధాకర్, బుచ్చి కార్పోరేటర్ జూగుంట కళ్యాణ్ ,నాయకులు జూగుంట పురుషోత్తమ్,ఇమ్మడి శెట్టి గోవింద య్య, బండ్ల కొండయ్య, తాళ్ళ నరసింహస్వామి, రేబాలనాయకులు భువనేశ్వరం మురళీకృష్ణా,గుత్తా శ్రీని వాసులు,కిషోర్, రేబాల నాయకులు శ్రీనివాసులురెడ్డి,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 18 పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు - ఎస్పీ



**మర్రిపాడు, మార్చి26,ప్రభాతవార్త** : రానున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 18ప్రాంతాల్లో పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసనట్లు జిల్లా ఎస్పీ ఎం.తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. మర్రిపాడు మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఎస్పీ మం గళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరు జి ల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందన్నారు. ఇందులో భాగంగా 18ప్రాంతాల్లో పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఈ చెక్‌పోస్టుల్లో ఎస్ఐ స్థాయి అధికారి , రెవెన్యూ సిబ్బంది , ఇతర అధికారులు ఉంటారన్నారు. ఇంతవరకు జిల్లాలో 10కోట్ల రూపా యలను ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. వివిధరకాల సంఘటనలకు సంబంధించి సుమారు 420కేసులను నమోదు చేశామన్నారు. చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ఆయామార్గాల్లో ప్రయాణించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్థానిక ఎస్ఐ విశ్వనాథరెడ్డిని ఆదేశించారు.ఆత్మకూరు సిఐ వేణు, మర్రిపాడు పోలీసులు పాల్గొన్నారు.

**3మద్యం బాటిల్స్ స్వాధీనం** జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో మంగళవారం 3మద్యం ఫుల్ బాటిల్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నుంచి కడపవైపు వెళుతున్న వాహనాన్ని ఎస్ఐ సారథ్యంలో తనిఖీ చేయగా 3బాటిల్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డి, ఆర్ఐ సురేంద్ర, విఆర్ఒ కేశవరావ్ తదితరులున్నారు.

## నారాయణతోనే అభివృద్ధి



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** పొంగూరు నారాయణ గెలిస్తేనే నగరాభివృద్ధి సాధ్యం అవుతుందని, ప్రజలే చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి అన్నారు. మంగళవారం నగరంలోని 16వ డివిజను పరిధిలోని బాలాజీనగర్, ఆంధ్రా బ్యాంక్ తదితర ప్రాంతాల్లో రమాదేవి బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. టీడీపీలోకి అధికారంలోకి వస్తే ప్రత్యేకంగా ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి పరచిన ప్రతి విషయాన్ని స్థానికులు గుర్తుంచుకున్నారన్నారు. నారాయణని తప్పకుండా గెలిపించుకుంటున్నామన్నారు. ఆ బాధ్యతపై మాపై ఉందని వారు చెపుతున్నారని ఆమె తెలిపారు. దోమలు లేని నగరంగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా నారాయణ పనిచేస్తాడని, రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యేగా నారాయణని, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని రమాదేవి అభ్యర్థించారు.

## 29వ డివిజన్లోని యూత్ వైసీపీలో చేరిక



**నెల్లూరు రూరల్,మార్చి 26,ప్రభాతవార్త:**బీజేపీకి ఓటు మత తత్వానికి చోటు జనసేనకి ఓటు వాలంటీర్ వ్యవస్థ రద్దు టీడీపీకి ఓటు సచివాలయ వ్యవస్థ రద్దు-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలజగనన్న పరిపాలనకు ముందు పరిస్థితి,జగన్ సీఎం అయిన తర్వాత సంక్షేమం,అభివృద్ధి,విద్య,వైద్య వ్యవస్థలల్లో మార్పు ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయండి 29 డివిజన్లోని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ఇంటింటా ఎన్నికల ప్రచారం రానున్న ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవి పెత్తందారులకు,నిత్యం ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే పేదల పక్షపాతి ప్రభుత్వానికి మధ్య జరుగుతున్నాయన్న విషయాన్ని ప్రజలందరు విజ్ఞతతో ఆలోచ్చిఆల్సి న అవసరం ఎంతైనా ఉందని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వివాదరహితులు,సంక్షేమ అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు.ఈ మేరకు ఆయన మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 29వ మున్సి పల్ కార్పొరేషన్ డివిజన్లోని గాంధీ నగర్ లో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలను ఉద్దేశించి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపికి ఓటు వేస్తే మత తత్వానికి చోటు ఇవ్వడమేనని,జనసేన పార్టీకి ఓటు వేస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దుకు మద్దతు ఇచ్చినట్లేనని పై రెండు ప్రజా సంక్షేమ నిరోధిక పార్టీలను కలుపుకొని ప్రజల ముందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే టోటల్ గా గ్రామ సచివాలయ వ్యవస్థ రద్దుకు మనం ఓటు వేసి నట్లే అన్న విషయాన్ని ప్రజలందరూ ఒక్కసారి మన్సూర్తిగా ఆలోచించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు.గతంలో ఒక సర్టాఫికెట్,రేషన్,ఆధార్ కార్డులు కావాలంటే ఎమ్మార్వో,ఎంపీడీవో పంచాయతీ స్థానిక నాయకులు ఇళ్ల చుట్టూ తిరగాల్సి న పరిస్థితి ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన తర్వాత పరిస్థితిని ప్రజలందరు ఒక్కసారి క్షుణంగా పరిశీలించి మంచి నిర్ణయాన్ని తీసుకొని ప్రజా సంక్షేమ లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నెల్లూరు రూరల్ నియాజకవర్గం నుండి పోటి చేస్తున్న తనకు,నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఫ్యాను గుర్తు పై మీ పవిత్రమైన ఓటు వేసవి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకాలని ప్రతి ఒక్కరిని మనవ్పూర్తిగా కోరుకుంటున్నానని నెల్లూరు రూరల్ వైయస్సా ర కోరారు.29 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్,జేసి ఎస్ కన్వీనర్ కొండ సాయి రెడ్డి,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి,రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య,దర్గా కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ ఖాదరి,జిల్లా వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11లోపు ధరఖాస్తుచేయండి



**వలేటివారిపాలెం మార్చి 26,ప్రభాతవార్త** పోలినేనిపాలెం సమీపంలోని కస్తూరిభా విద్యాలయంలో 6వ తరగతి ,ఇంటర్మీడియట్ మొదటి సంవ త్స రంలో చేరెందుకు ఏప్రిల్ 11 లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయా లని ప్రత్యేక అధికారి జి.గోవర్ధని తెలిపారు. ఆసక్తి, అర్హతగల బాలికలు ఏపీకేజీబీ వీ.ఏపీసిఎఫ్ఎస్ ఎస్.ఇన్' అ ను వెబ్‌సైట్ నుందు పూర్తి వివరాలు పొందుపరచాలన్నా రు.ధరఖాస్తు హార్డు కాపీని సంబంధిత ధృవపత్రాలతో కేజీబీవి నందు అందచేయాలని ఆమె సూచించారు.6వ తరగతిలో 40, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 40సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు రాష్ట్రస్థాయి అధికారులు అర్హులను ఎంపిక చేయనున్నారు. అర్హులంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గోవర్ధనివిజ్ఞప్తిచేశారు. పూర్తి వివరాలకు కస్తూరిభా విద్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఎన్నికల నియమ,నిబంధనలు తప్పని సరిగా పాటించాలి



**రాపూరు,మార్చి26ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ ఆధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాలోని రాపూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రాపూరు మండల సమావేశ మందిరంలో బూత్ లెవల్ అధికారులు,సెక్టోరియల్ఆపిసర్లు,పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలుఅందరికి అనుకూలమైన వాతావరణంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలోఎన్నికల నిర్వహణకు నియమించిన అధికారులందరూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను అమలు చేయాలన్నారు. ఎన్నికలప్రవర్తనా నియమాల్ని రాజకీయ పార్టీలు,రాజకీయ పార్టీ ఆభ్యర్ధులు,అధికారులు అందరూ కూడా తప్పని సరిగాపాటించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు సజవుగా స్వేచ్ఛగా, నిజాయితీగా ఓటు వేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల అధికారులు విధి నిర్వహణలో అపోహలకు తావులేకుండా విధులను నిర్వర్తించాలన్నారు.సార్వత్రిక ఎన్నికలలో చిన్న పోరపాటు కూడా జరగకుండా ప్రణాళికా బద్దంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయిలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను అములు చేయాలన్నారు. సిబ్బంది సరైన శిక్షణతీసుకోని ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కునువినియోగించుకోవడానికి ఓటర్లకు కనీస మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోఫామ్ 7, ఫామ్ 8 సవరణల కోసం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, వెంకటగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్యాన్ చంద్ రాపూరులోని సి.వి.కె. ప్రభుత్వజూనయిర్ కలేజిలోని ఫోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ కోటి రెడ్డి, తహశిల్దార్ వెంకటస్వామి, యంపీడీఓ గంగయ్య,సిఐ యం.సుబ్రమణ్యం, ఎన్నికల అధికారులు,బి.ఎల్.ఓలు వున్నారు.

## శిక్షణ తరగతులను ప్రణాళికబద్దంగా నిర్వహించండి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త:** ఎన్నికల శిక్షణా తరగతులను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,కమిషనర్ వికాస్ మర్మత్ మాస్టర్ ట్రైనర్స్‌కు సూచించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మాస్టర్ ట్రైనర్స్ తో రిటర్నింగ్ అధికారి సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్,ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈ నెల 28,30 వ తేదీల్లో స్థానిక డి.కె.మహిళా కళాశాలలో నిర్వహించనున్న ఎన్నికల శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులు,సహాయక పోలింగ్ అధికారుల విధి విధానాలను వివరించారు.శిక్షణలో అన్ని అంశాల పట్ల పోలింగ్ అధికారులకు ఉత్తమ తర్ఫీదు ఇవ్వాలని,సందేహాలకు తావులేకుండా వివరించాలని సూచించారు.శిక్షణలో డిస్ట్రిబ్యూష్యన్ కేంద్రాల్లో తీసుకోవాల్సి న ఏర్పాట్లు,మెటీరియల్ పరిశీలించకపోవడం,మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం,మార్క్ పోల్ విధానం,ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్ మెంట్,వి వి ప్యాట్ల ఏర్పాటు,పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో నగర పాలక సంస్థఅదనపు కమిషనర్,శర్మద,ఏ ఆర్ ఓ పి దేవి కుమారీ,పి.వెంకట రమణ,హెల్త్ ఆఫీసరు పి వెంకటరమణ,ఈ.ఈ. చంద్రయ్య,ఏ.ఈ.ఆర్.ఓ వెంకటేశ్వర రావు,టి.పి.ఆర్.ఓ ప్రసాద్,మేనేజర్ ఇనాయతుల్లా,మాధవి పాల్గొన్నారు.

## ప్రచార అనుమతులు తప్పక తీసుకోవాలి

**నెల్లూరు అర్బన్,మార్చి26,ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియమావళిని అనుసరించి రాజకీయ పార్టీలు,అభ్యర్ధులు ప్రచార అనుమతులు తప్పక తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హ రినారా యణన్ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశాల నిర్వహణ,మైక్‌సెట్టింగ్,ఆయా పార్టీల తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు,వాహనాల విని యోగం,ప్రదర్శనలు,అందులో ఉపయోగించే లౌడ్ స్పీకర్లు,వీధి సమావేశాలు,గాలి బెలూన్ల ఏర్పాటు, అంతర జిల్లాల ప్రచార వాహనాలు,బ్యా రికేట్లు,మైకులు లేకుండా ఏర్పాటు చేసిన సమావేశాలు, ఇంటింటి లేదా గడపగడపకు ప్రచారం చేయడానికి ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి తప్పనిసరి అని తెలిపారు.కరపత్రాల పంపిణీ,జెం డా లు,బ్యానర్ల ఏర్పాటు,వాల్‌పోస్టర్లు,హోర్డింగ్‌ల ఏర్పాటుకు అనుమతులు తప్పక తీసుకోవాలని తెలి పారు.అదేవిధంగా ప్రతికా ప్రకటనలు,స్టిక్కర్లు, అతికించుట,సాంస్కతిక కార్యక్రమాలు తదితర ఏ కార్యక్ర మం అయినా ప్రచారంలో భాగంగానే పరిగణిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రకటనలో తెలిపిన ప్రతి అంశానికి ఆయా ప్రాంతాల్లో ఎన్నికల అధికారి అనుమతి పత్రం తప్పక కలిగి ఉండాలని,సంబంధిత అధికారులు అడిగనప్పుడు సమర్పించాలని,ఆలా చేయకపోతే ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ముస్లింలకు అత్యున్నత ప్రాధాన్యత వైసీపీలోనే



**నెల్లూరు రూరల్,మార్చి 26,ప్రభాతవార్త:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ నాయకులకు ఏడు మంది ఎ మ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించిన ముస్లిం పక్షపాతిగా ముద్ర వేసుకున్న ఏకైక నా యకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.నెల్లూరు మదీనావాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ తో భేటీ అయిన విజయసాయిరెడ్డి,ఆదాల,ఖలీల్ అమ్మద్ తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి.పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మంగళవారం 36వ డివిజన్లోని శాంతినగర్ లో ఆయన నివాసంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డితో కలిసి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ మాకు మద్దతు తెలపడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.జనాభా ప్రాతిపదికన ఆయా కులాల ప్రతినిత్యం ఉండాలన్నదే జగన్ లక్ష్యం అన్నారు.నెల్లూరు సిటీలో ముస్లిం అభ్యర్థిని నిలబెట్టి ముస్లింలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ భటీ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి,36 డివిజన్ ఇంచార్జి పిండి సురేష్,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్,తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తుకు బాబే గ్యారెంటీ



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** యువత భవిష్యత్తు బంగారు బాటలో పడాలంటే అందుకు నారా చంద్రబాబునాయుడే గ్యారెంటీ అని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. మంగళవారం నగరంలోని 4వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. వారందరికి నారాయణ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అరాచకపుపాలనతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారన్నారు. ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారెంటీ అన్నాడు. వైసీపీ పలనలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నాడు. జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని ఆరోపించాడు. నిరుపేద కుటుంబం నుంచి నేను మంత్రి స్థాయికి ఎదిగి పుట్టిన ఊరుకి మేలు చేయాలనే రాజకీయాల్లోకి వచ్చానన్నాడు. అందుకు చంద్రబాబు పూర్తిగా సహకరిస్తున్నాడన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే నగరాభివృద్ధిని వేగవంతం చేస్తామని ఆయన హామీ ఇచ్చాడు.

## గంజాయి, డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మార్చిన కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి !



**కావలి, మార్చి 26 ప్రభాతవార్త** కావలి ప్రాంతాన్ని గంజాయి, డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీర్చిదిద్దారని కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. కావలి ముసునూరు టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కావలిలో 123 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి దాదావు 600 కోట్ల రూపాయలు దోపిడీ చేసిన ఘనచరిత్ర ప్రతాప్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎవరు నిజాయితీ పరులో రానున్న ఎన్నికల ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని కావ్య సవాళ్లు విసిరారు. ప్రశాంత వాతావరణంలో వున్న కావలిని అశాంతి నిలయంగా మార్చారన్నారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు ప్రజల కోసం పనిచేశారన్నారు. ఎక్కడో సంపాదించుకుని కావలి నియోజకవర్గ అభివృద్దికి ఖర్చు పెట్టారన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాత్రం దోపిడీ చేసి దోచుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు.కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట వినపడితే ప్రజలు మండిపడుతున్నారన్నారు. ఎందుకయ్యా ఆయన దోచుకోవడానికేనా అంటూ ప్రశ్నిస్తున్నారన్నారు. దెయ్యాలు వేదాలు వల్లినట్లు ఎమ్మెల్యే మాటలు వున్నాయన్నారు. ఆయన పదేపదే తనకు వున్న అన్నారం క్వారీపైనే విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. రాజకీయాల్లోకి ప్రతాప్‌రెడ్డి రాక ముందే తనకు అన్నవరం క్వారీ వుందని గుర్తు చేశారు.తనను టిడిపి అభ్యర్థి ప్రకటించడంతో ప్రతాప్‌రెడ్డి చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని తనపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. కావలి పట్టణ నడిబొడ్డున వున్న అమృత పథకం ఫైలాన్ ధ్వంసం, ఎన్టీఆర్ విగ్రహం కూల్చివేత, దోపిడీలు, అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి రౌడీనా లేక నేను రౌడీనా చెప్పాలని డిమాండ్ చేశారు. పెయిడ్ ఆర్టిస్టులతో ఎన్ని తప్పుడు రాతలు రాయించినా కావలి నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాకు అడ్డాగా మార్చిన ఎమ్మెల్యేపై ఆయన విరుచుకుపడ్డారు. తన క్వారీకి 143 కోట్లు ఫైన్ వేయించాడన్నారు. దీనిపై కోర్టును ఆశ్రయించగా అధికారులను కోర్టు చీకొట్టి చీవాట్లు పెట్టిన సంగతి నీకు తెలియదా అని ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వులను తెలుసుకుని కూడా వక్రభాష్యం చేస్తూ నిందలు వేయడం సరికాదన్నారు. ప్రతాప్‌రెడ్డి నిజమైన పాతవూరు బిడ్డవు అయితే 123 ఎకరాల భూమిని నువ్వు, నీ అనుచరులు ఎలా ఆక్రమించుకుంటారని ఆయన ప్రశ్నించారు. నీ అండతో అల్లరి మూకలు పేట్రేగిపోతుంది నిజం కాదా అని అన్నారు. తాను ముందుగా 9.47 ఎకరాలు, ఆ తర్వాత మరో 12 ఎకరాలు క్వారీ కోసం అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పనులకు కంకరను తోలడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి తాను ఎలాంటి బాకీ లేదన్నారు. ప్రభుత్వమే తనకు బాకీ వుందన్నారు. ఎవరినైనా తీసుకుని రా నీ లెక్కలు, నా లెక్కలు తేల్చుకుందాం అన్నారు. ముఖ్యమంత్రి తలుచుకున్నా తనపై కేసు పెట్టలేకపోయారంటే తన నిజాయితీ ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. కావలిలో పోటీ చేసే అర్హత ప్రతాప్‌రెడ్డికి లేదన్నారు. కావలి రైల్వే ట్రాక్ వద్ద వున్న భూమిని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనుచరులైన కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, తదితరుల వద్ద కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దానిలో ఎలాంటి ప్రభుత్వ భూమి లేదన్నారు. ప్రతాప్‌రెడ్డి మీద ఏడు కేసులు వున్నాయన్నారు. 2014లో ఎమ్మెల్యే ఇచ్చిన నకిలీ మద్యంతో కొంతమంది బలయ్యారని గుర్తు చేశారు. కావలి 420 ప్రతాప్‌రెడ్డి అని ఎన్నికల కమీషన్‌కు ఇచ్చిన కేసుల వివరాల్లో వుందని విమర్శించారు. సరస్వతి నిలయమైన విద్యాలయంలో నకిలీ మద్యాన్ని దాచిపెట్టిన ఘనుడు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు.ఈ డంప్‌న్ని ఎక్కడ బయటపెడతానోనని భయపడి 15 రోజుల క్రితం ఆ నకిలీ మద్యాన్ని తీసి ఫారెస్ట్‌లో ధ్వంసం చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. లారీలు వుండేది రోడ్డు మీద తిరగడానికేనని వాటికి ట్యాక్స్‌లు చెల్లిస్తున్నామన్నారు. సేవ చేయడంలో పోటీపడదామని కావ్య సవాల్ విసిరారు. ఎవరు నిజాయితీ పరులో ప్రజాక్షేత్రంలోకి తేల్చుకుందామని హెచ్చరికలు చేశారు. మే 13న జరిగే ఎన్నికలలో కావలి ప్రజలు ప్రతాప్‌రెడ్డిని తరిమికొట్టేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఈ సమావేశంలో కావలి టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ఎన్నికల కన్వీనర్ కండ్లగుంట మధుబాబునాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావులూరి దేవకుమార్, యువత అధ్యక్షుడు పూడిపర్తి మురళి, లీగల్ సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు అక్కిలిగుంట సూర్యప్రకాష్, శ్రీధర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, బోగ్యం కిషోర్‌రెడ్డి, ముస్లిం నేత హాజరత్, చిత్తాబత్తిన మాల్యాద్రి, వల్లూరి వెంకట కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## మలిశెట్టి ఈశ్వరమ్మకు నివాళులర్పించిన టిడిపి అభ్యర్థి కావ్య



**కావలి, మార్చి 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మాతృమూర్తి మలిశెట్టి ఈశ్వరమ్మ భౌతికకాయాన్ని కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సందర్శించి పూలమాల వుంచి నివాళులర్పించారు. మలిశెట్టిని ఆలింగనం చేసుకుని కావ్య ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియలలో కావ్య కృష్ణారెడ్డి స్మశాన వాటిక వరకు నడిచి అంతిమ వీడ్కోలు పలికారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కొమ్మలపూడిలో సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**మనుబోలు, మార్చి 26, ప్రభాతవార్త :** రాబోవు 2024 ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సర్వేపల్లి నియోజకవర్గ అభ్యర్థి, మాజీ మంత్రి వర్యులు ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలిచి మళ్ళీ మంత్రి అవుతారని మండల టీడీపీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి జోష్యం చెప్పారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మంగళవారం సాయంత్రం మన్నెమాల భాస్కర్‌రెడ్డి నివాసంలో మన్నెమాల భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ సారి తమ నాయకుడు 30 నుండి 40వేల మెజార్టీతో గెలుస్తాడని, మళ్ళీ టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. మన్నెమాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రజల మనిషి అని, పేదల పాలిట పెన్నిది అని, నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సారి సోమిరెడ్డికి బ్రహ్మరథం పడతారని, దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నేత మన్నెమాల శ్రీనివాసులురెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మన్నెమాల ఆదినారాయణరెడ్డి, చెన్నారెడ్డి భక్తవత్సల రెడ్డి, టీడీపీ సీనియర్ పొన్నూరు రామకృష్ణయ్య, సూరిశెట్టి నాగేశ్వరరావు, హరిబాబు, కొండ్రెడ్డి ఉమామహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులు తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి



**సీతారామపురం మార్చి 26 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో సీతారామపురం మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతా లైన నారాయణమ్మ పేట చిన్న నాగంపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను మంగళవారం జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లా డుతు జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో 15 చెక్‌పోస్టులను జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ,మూడు చెక్‌పోస్టులను జిల్లాలోపల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు వాహన తనీఖిలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్దానిక పోలీస్‌స్టేషన్‌లో తనీఖి చేసి రికార్డులు పరిశీలించారు. కేసుల వివరాలు తెలుపుతున్నారు. ఈకార్యక్రమంలో కావలి డిఎస్‌పి ఎం .వెంకటరమణ, ఉదయగిరి సిఐ డి. గిరిబాబు, సీతారామపురం ఎస్‌ఐ పి అనూషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, మార్చి26పభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ ప్రాంగణంలో గురువారం చేపట్టనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేలా యువత సహకరించాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సొసైటీ కార్యాలయంలోమంగళవారం ఆయన మాట్లాడుతూ గురువారం సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని రెడ్‌క్రాస్ సహకారంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యువత , స్వచ్ఛంద సంస్థలు, రైతులు సహకరించి ఈ క్యాంపును విజయవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్, డైరెక్టర్లు ఏ. ప్రసాద్, జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులు పూర్తిస్థాయిలో ఎన్నికల నియమావళిని పాటించాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని ఆర్‌వో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన విషయాలను రాజకీయ పార్టీలు పూర్తిసా ధయిలో అవగాహన చేసుకుని నిబంధనల ప్రకారం సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సూచన లను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీసీ, స్వీప్, బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఎక్కువ మొత్తంలో డబ్బును తరలించరాదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రాజకీయ పార్టీలు సభలు, ర్యాలీ లు ఎన్నికల ప్రచారం నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈఆర్‌వో స్పెషల్ డిప్యూ టీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, ఏఈఆర్‌వో కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఈవీఎం నోడల్ ఆఫీసర్ , ఇందుకూరుపేట తహసీల్దార్ జి. రమేష్, బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో వైసీపీ , టీడీపీ, బీజేపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**ఉలవపాడు, మార్చి 26, ప్రభాతవార్త :** ఎన్నికల విధుల్లో ఏమైనా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా సరిహద్దు ప్రాంతమైన ఉలవపాడు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సమాచారాన్ని అందజేయాలన్నారు. మద్యం, నగదు తరలించే అవకాశం ఉన్నందున ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ నఫీజ్ భాష, ఎస్సై బాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. స్థానిక పరమేశ్వరి నగర్, వాకర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను డాక్టర్ మంగళవారం పర్యవేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటిపై నగర పాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్ ను అతికించాలని సూచించారు. డ్రైను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతాయని ప్రతిఒక్కరూ క్రమశిక్షణగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. అనంతరం స్థానిక డివిజన్లో జరుగుతున్న దోమల నివారణా చర్యల్లో భాగమైన ఫాగింగ్, మందు పిచికారీ, డ్రైను కాలువల పూడికతీత పనులను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రధాన రోడ్లమీద వాహనాదారులకు ఇబ్బందిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక పరమేశ్వరి నగర్ ప్రాంతంలో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు ప్రత్యేక వాహనాల ద్వారా తంరించారు. వాహన ప్రమాదాలకు కారణమవుతున్న పశువులు యధేచ్ఛగా రోడ్లపై సంచరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందని డాక్టర్ తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని. వాటి ఇష్టానుసారంగా తిరిగితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని డాక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచారంలో కాటంరెడ్డి

**అల్లూరు, మార్చి 26 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్న మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కొన్ని వారాల నుండి ప్రచారాన్ని మొదలు పెట్టారు. అందులో భాగంగా మంగళవారం విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు సాయంత్రం అభిమానులు, నాయకులతో కలిసి అల్లూరులోని దొరచేను, బోడివారితోపు, అల్లిమడుగు సంఘం, కొండయ్యగుంట, పల్లిపాడు ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తున్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్నానని త్వరలో పార్టీ గుర్తును అందరికి తెలియజేస్తానని, ఇవే చివరి ఎన్నికలు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ప్రచారంలో స్థానిక నాయకులు, విష్ణువ ర్ధన్‌రెడ్డి అభిమానులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆరు నెలలుగా మెమో రైళ్లు రద్దుతో ప్రయాణికులకు ఇక్కట్లు

**బిట్రగుంట, మార్చి 26 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని విజయవాడ-చెన్నై మధ్య నడిచే మెమో రైళ్లు గత ఆరు నెలలుగా చిన్నపాటి కారణాలతో రద్దు చేస్తుండటంతో మధ్యతరగతి, సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే విజయవాడ-బిట్రగుంట మధ్య నడిచే 07977, 07978 మెమో రైళ్ళు గత నెల 26వ తేది నుండి ఈ నెల31వ తేది వరకు, బిట్రగుంట-చెన్నై మధ్య నడిచే 17237,17238 మెమో రైళ్లు గత నెల 26వ తేది నుండి ఈ నెల 29వ తేది వరకు రద్దు చేశారు. డివిజన్ పరిధిలో మూడవ రైలుకు సంబంధించి రోలింగ్ కారిడార్ బ్లాక్ ప్రోగ్రాంలు వున్నందున వీటిని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే మార్చి 31వ తేది తర్వాత వీటిని కొనసాగిస్తారో లేదా పునరుద్ధరిస్తారా రైల్వే శాఖ స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా చెన్నై వెళ్లే మెమో రైళ్ళలో అధిక భాగం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే మధ్య తరగతి ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ మెమో రైళ్ల రద్దు కారణంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకుండా విజయవాడ వైపు వెళ్లే మెమో రైళ్లలో ఎక్కువ భాగం రాజధాని ప్రాంతాలలో వారి అవసరాల కోసం ప్రయాణిస్తుంటారు. ఇకనైనా రైల్వే శాఖ మెమో రైళ్ళను పునరుద్ధరించకపోతే సామాన్యులు మరింత కష్టనష్టాలు ఎదుర్కొనే అవకాశం వుంది. మెమో రైళ్లను నడపడం వల్ల రైల్వే శాఖకు ఆదాయం వున్నప్పటికీ ఏవో కుంటిసాకులు చెప్పి వీటిని రద్దు చేయడం ఏమిటని రైల్వే శాఖ అధికారులను వారు ప్రశ్నిస్తున్నారు. వీటిపై పార్లమెంట్, రాజ్యసభ సభ్యులు కూడా స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని వారు విమర్శిస్తున్నారు.

## ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీపై రూరల్ డీఎస్పీ ఆరా



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారి తాలూకా ఆఫీస్ ప్రహరీ గోడ సమీపంలో ఉన్న ప్రభుత్వ మద్యం షాపులో ఆదివారం అర్థరాత్రి గుర్తు తెలియని దొంగలు పడి షాపు తాళాలు పగలకొట్టి షాపులో ఉన్న 8.70 లక్షలు అహరించుకుపోవడం, దీంతో పాటు మద్యం కార్టూన్ బాక్స్‌ను కూడా తీసుకెళ్లడం జరిగింది. ఈ మేరకు మంగళవారం రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి మద్యం షాపును ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సం దర్భంగా మద్యం షాపులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కె. మల్లికార్జున్‌ను ఈ దొంగతనంకు సంబ ంధించి పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం షాపులో ఏయే ప్రాంతం నుంచి డబ్బులు చోరీకి గురయ్యాయి. అనే విషయాలపై నిశితంగా పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనలో ఆయన వెంట కోవూరు సీఐ శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ హేమలత, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మలిశెట్టి తల్లి ఈశ్వరమ్మకు నివాళులర్పించిన పసుపులేటి



**కావలి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎయంసి చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి ఈశ్వరమ్మ(75) అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, కావలి నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ కావలి వైకుంఠపురంలోని వారి నివాసానికి వెళ్లి ఈశ్వరమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మలిశెట్టి వెంకటేశ్వర్లను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పసుపులేటి సుధాకర్ వెంట పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన మట్ల సోదరులు



**ఉదయగిరి,మార్చి26,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఎస్సీ కాలనీ,బీసీ కాలనీ,పూసలోల్ల సెంటర్లో గల ప్రాంతాల్లో ప్రజలు నీటి కొరత సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటు న్నారు. మహిళలు పలుమార్లు అధికారులకు,ప్రజా నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో చేసేదేమిలేక తమ సమస్యలను తీర్చే నాయకుడు లేడని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో ఉదయగిరి పట్టణానికి చెందిన మట్ల సోదరులు విషయం తెలుసుకుని తమ సొంతనిధులను వెచ్చించి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు నీటి అవసరాన్ని తీర్చారని స్థానిక మహిళలు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నీటి యద్దడిని ఉదయగిరి పట్టణ ప్రాంత ప్రజలు ఉదుర్కొంటున్నారని,తాము చూసి వారి బాధలు అర్థంచేసుకుని తమకు తోచిన సహాయం చేస్తున్నామన్నారు.ఉదయగిరి టిడిపి శాసనసభ్య అభ్యర్థి కాకర్ల సురేష్,మా ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి చేస్తున్న సేవలు మమ్మల్లి ఈ విధంగా సహాయంచేయడానికి ప్రోత్సహించాయని మట్ల సోదరులు తెలిపారు.అడిగిన వెంటనే నీటిని సరఫరా చేసిన మట్ల సోదరులకు స్థానిక మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీ నేతలు వైసిపిలో చేరిక



**కావలి రూరల్, మార్చి 26 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ నుంచి తెలుగుదేశం, జనసేన, పసుపులేటి సుధాకర్ వర్గాలకు చెందిన 60 కుటుంబాల వారు రుద్రకోట వైసిపి నాయకులు దేవళ్ళ బసవయ్య, సుబ్బరాజు, శీనయ్య, వల్లెపు రాధయ్య, తమ్మిశెట్టి శీనయ్యల ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికి అండగా వుంటానని హామీ ఇచ్చారు. రుద్రకోట వడ్డిపాళెం నుండి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్‌సిపిలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపికి చెందిన దేవళ్ళ శివరాజు, నాగరాజు, గండికోట చిన్నారావు, కొండయ్య, జనసేన నుండి తమ్మిశెట్టి చినవెంకయ్య, గండికోట కొండలరావు, చంద్రగిరి గోవిందు, పసుపులేటి సుధాకర్ వర్గానికి చెందిన గండికోట నరసింహ, మాధవ, ఉప్పు రవి, రమణయ్య, చినకోటేశ్వరరావు, తమ్మిశెట్టి ఆంజనేయులు, దేవళ్ళ రవీంద్ర, వల్లెపు అరుణ్, తన్నీరు వెంకటేశ్వర్లు, మరి కొంతమంది వైసిపిలో చేరారు. సియం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వైసిపిలో చేరడం జరిగిందని వారు తెలిపారు.

## కావలి పట్టణ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడుకు ఘనసత్కారం



**బిట్రగుంట, మార్చి 26 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాల మూడు రోజులలో సుమారు 15 వేల మంది విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారికి ఉచిత భోజన వసతి సదుపాయలు కల్పించినందుకు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కావలి పట్టణ అధ్యక్షుడు పుత్తూరు సుధాచారిని ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు విశ్వబ్రాహ్మణులంతా ఐక్యమత్యంగా కలిసి వుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సమితికి చెందిన అన్నవరపు శ్రీనివాసాచారి, పల్లం నరేంద్రాచారి, మనగంటి బ్రహ్మానందాచారి, కలిపాక వేణాచారి, పి.సుబ్బనాచారి, పి.బాలబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు కుటుంబం బలవన్మరణాలకు కారకులను కఠినంగా శిక్షించాలి

**నెల్లూరు టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :** కడపజిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత సామాజిక వర్గానికి చెందిన పాల సుబ్బారావు కుటుంబం బలవన్మరణాలకు గల కారణాలపై విచారణ జరిపి అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దేవాంగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మన్నెం సతీష్, పముజుల శంకరయ్య మంగళవారం నాడక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు సుబ్బారావు పెద్ద కుమార్తెకు పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆత్మహత్యలకు ప్రేరేపించిన నిందితులు ఎంతటి వారైనా సరే చట్టపరిధిలో కఠినంగా శిక్షించాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే చేనేత కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు మరియు ఇతర కారణాల వల్ల బలవన్మరణాలకు పాల్పడవద్దని ఈ సందర్భంగా వారు కోరారు. వృత్తిపరమైన లేదా ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైన నేతన్న కుటుంబాలు ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా తోటి సంఘీయులను లేదా చేనేత సంఘాల వారిని సహాయం కొరకు సంప్రదించాలని సూచించారు. భాదిత కుటుంబానికి చెందిన దివంగత సుబ్బారావు కుటుంబానికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందించేందుకు నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమం సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు ఈ ప్రకటనలో భరోసా ఇచ్చారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హజరత్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## అర్చకులపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం:** కాకినాడ శివాలయంలో అర్చకులుగా పనిచేస్తున్న సాయిశర్మ, విజయ్‌కుమార్ శర్మలపై ఆలయంలో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సభ్యురాలు, మాజీ డైరెక్టర్, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ఏపీ తడకపల్లి సుధారవీంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న సుధారవీంద్ర నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక అర్చకులపై భౌతిక దాడులను చేసిన మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ నిందితుడికి మద్దతు ఇస్తున్న ఆయన ఈఓ, కాకినాడ జిల్లా దేవదాయశాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా విధుల నుంచి వారిని తొలగించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయకుండా, టీడీపీని గెలిపించుకోవాలని బ్రాహ్మణ సామాజికవర్గానికి సుధారవీంద్ర సూచనలు చేశారు. ఈ సమావేశంలో సేతు మాధవరావు, దేవర్స్ సుబ్బారావు. ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశాల్లో ఓటు అత్యంత కీలకమని , దీనిని దృష్టిలో పెట్టుకుని యువత తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలని స్వీప్ నోడల్ ఆఫీసర్ పీవీ రత్నం పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేసేలా దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఓటుకు సంబంధించి గోడ పత్రికలను ఆవిష్కరంచారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎన్. రవిశంకర్‌రెడ్డి, సీఆర్‌పీ మల్లేశ్వర్‌రెడ్డి, సీసీ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి



**ఉదయగిరి,మార్చి26,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో రమేష్‌రాజ్ ప్రేమ్‌కుమార్,తహశీల్దార్ నెహ్రూబాబు,వివిధ రాజకీయ మండలస్థాయి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీకి చెందిన వారు ప్రచారాన్ని నిర్వహించుకునే క్రమంలో పాటించాల్సిన నియమనిబంధనల గురించి,నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయబడతాయో వారికి వివరించామని తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగస్తులెవ్వరూ పాల్గొనకుండా చూసుకోవాలని,పార్టీ కార్యక్రమాలు జరిగేటప్పుడు ప్రచార వాహనాలకు,ర్యాలీలకు,సభలకు,సమావేశాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపామని తెలిపారు .అంతేకాకుండా బూత్‌స్థాయిలో ఏజెంట్లును నియమించేటప్పుడు వారికి తగిన అనుమతి పత్రాలను,గుర్తింపు కార్డులను,ముందుగా తీసుకోవాలని ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మున్వర్ మృతి పార్టీకి తీరని లోటు



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం :** సేవాతత్పరుడు, మనస్సున్న నాయకుడు, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ షేక్ మున్వర్ మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ నేతలు అన్నారు. మంగళవారం జెండా వీధిలోని మున్వర్ నివాసానికి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు మున్వర్ మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. పవిత్రరంజాన్ మాసంలో అల్లాహ్ నుంచి పిలుపురావడం మున్వర్ భాయ్ చేసిన సేవా కార్యక్రమాలకు నిదర్శనమని కొనియాడారు. ఆయన కుటుంబసభ్యులకు అల్లాహ్ కరుణ కటాక్షాలు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌యాదవ్ ఉన్నాడు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టికి మాతృ వియోగం



**కావలి, మార్చి 26 ప్రభాతవార్త :** కావలి ఎయంసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి మలిశెట్టి ఈశ్వరమ్మ (73) మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు బంధువుల, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య జరిగాయి. మలిశెట్టి మాతృమూర్తి మృతి చెందిందన్న విషయం తెలుసుకున్న టిడిపి, జనసేన, బిజెపి, కాపు నేతలు, పట్టణ ప్రముఖులు, అభిమానులు తండోపతండాలుగా తరలివచ్చి ఈశ్వరమ్మ భౌతికకాయంపై పూలమాలలు వుంచి నివాళులర్పించారు. మలిశెట్టిని పలకరించి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

## మందులు వాడకంలో నిర్లక్ష్యం చూపవద్దు



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలతో ప్రస్తుతం మంచంలో ఉన్న వారు ఈ వేసవిలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సారి ఎండలు కూడా తీవ్రంగా ఉంటాయనే నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణ పట్ల వారు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బీపీ షుగర్ వ్యాధులు ఉన్న వారు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వింజమూరుకు చంద్రబాబు రాక 29న



**వింజమూరు,మార్చి26,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 29న వింజమూరు వస్తారని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. మంగళవారం చంద్రబాబు పర్యటనకు సంబంధించి హెలిపాడ్ కు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా వింజమూరు లో రోడ్‌షో నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, మాజీ ఎఎంసి చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డి , కాకర్ల వెంకట్ , టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మండల తాజా,మాజీ కన్వీనర్లు గొంగటిరఘునాథరెడ్డి, గూడా నరసారెడ్డి, వింజమూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, ఐటిడిపి ఇన్‌చార్జ్ ఆరికొండ శ్రీనివాసులు, గణపం సుదర్శన్‌రెడ్డి, పాములపాటి మాల్యాద్రి , దుత్తలూరు ఇన్‌చార్జ్ శ్రీకుర్తి రవీంద్రబాబు, ఉదయగిరి, సీతారామపురం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు గోని దయాకర్ డిమాండ్ చేశారు. కోవూరులోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చక్కెర కర్మాగారాన్ని 2013లో మూసివేయడం జరిగిందని, అప్పటి నుంచి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు ఎటువంటి జీతభత్యాలు చెల్లించలేదన్నారు. ఇప్పటివరకు సుమారు 22.33 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ కర్మాగారం మూసివేసే నాటికి 200 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఇప్పటి వరకు వివిధ కారణాలు, అనారోగ్యం వలన 60 మంది వరకు మృతిచెందారన్నారు. ఇప్పటికీ రిటైర్డ్ అయిన ఉద్యోగులు, కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నా.. వారికి రావాల్సిన బకాయిలు కూడా నేటికీ విడుదల కాలేదన్నారు. ఈ విషయమై సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినా ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేదన్నారు. రాష్ట్రంలో మూసివేసిన కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారాల బకాయిలను ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి చెల్లించేలా దృష్టి పెట్టారన్నారు. ఇందులో అనకాపల్లి, చిత్తూరు. రేణిగుంట, కడప ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. ఇప్పటికే కోవూరు షుగర్ ఫ్యాక్టరీ విషయమై అమరావతిలో అధికారులను పలు దఫాలుగా కలిసి జీతాల బకాయిలపై మాట్లాడడం జరిగినా.. త్వరలో చెల్లిస్తాం అని చెప్పారే తప్ప అవినేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని కోవూరు ఎమ్మెల్యే హడావుడిగా కోవూరులోని వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో కార్మికుల జీతాలు మంజూరు అయ్యాయని, ఒక వారంలో వారి వారి ఖాతాల్లో జమ అవుతాయని ప్రకటన చేశారని, రెండు నెలలు అయినా ఒక్క పైసా కూడా జమ కాలేదన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని జీతభత్యాలు వెంటనే చెల్లించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చే వారిని నిలదీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు మల్లికార్జున, శ్రీనివాసులు, చెన్నయ్య మునుస్వామి, తదితరులు ఉన్నారు.

## చాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన వింజమూరు




**వింజమూరు,మార్చి26,ప్రభాతవార్త :** వింజమూరు కు చెందిన షేక్ మహ్మద్ షాహీర్ హుసేన్ జాతీయ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో సత్తాచాటారు. ఈనెల 20నుండి 23వ తేదీ వరకు జరిగిన జంషెట్‌పూర్‌లో జరిగిన 6వ జాతీయ పారాబ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో మహ్మద్ షాహీర్ హుసేన్ విజేతగా నిలిచి కాంస్యపతకాన్ని సాధించారు. సుమిత్‌గార్గ్ తో కలసి డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. 2022లో ఒడిస్సాలో జరిగిన జాతీయ పారా బాడ్మింటన్‌చాంపియన్‌షిప్‌లో కూడా కాంస్యపతకాన్ని సాధించారు. ఉగాండా లో జరిగిన పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించి భారతపతాకాన్ని రెపరెపలాడించారు. మహ్మద్ షాహీర్‌హుసేన్ తండ్రి ఖాదర్‌హుసేన్ వింజమూరు మండల సర్వేయర్‌గా , తల్లి షంషాద్‌బేగం స్కూల్ అసిస్టెంట్‌గా , చెల్లెలు షేక్ షాజాహుసేన్ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఎస్‌పిఆర్‌నిసర్గ అకాడమీ బెంగుళూరులో ప్రతీక్ ఖురానా సహాయంతో ఈ విజయాలను సాధిస్తున్నాడు. సురాటకల్ నందు షాహీర్ హుసేన్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. వరుస విజయాలు సాధిస్తున్న హుసేన్‌ను వింజమూరులోని ఆయన సన్నిహితులు, స్నేహితులు అభినందించారు.

## మలిశెట్టి ఈశ్వరమ్మకు నివాళులర్పించిన వంటేరు, మాలేపాటి



**కావలి, మార్చి 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి ఈశ్వరమ్మ మృతి చెందడంతో కావలిలోని మలిశెట్టి నివాసానికి కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయడులు మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. ఆమె భౌతికకాయంపై పూలమాలలు వుంచారు. మలిశెట్టిని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నోడల్ అధికారుల నియామకం



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లాలో రెవెన్యూ బకాయిలు ఎక్కువగా ఉన్న సెక్షన్‌లకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ తెలిపాడు. మంగళవారం నగరంలోని విజయన్ విద్యుత్ భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్, డిప్యూటీ, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలు ఉన్నచోట నోడల్ అధికారులు వారికి నిర్ధేశించిన సెక్షన్‌లో కలెక్షన్లు మానిటరింగ్ చేసి బకాయిలు వసూలు చేయాలన్నాడు. అలాగే ప్రతి సెక్షన్ అధికారి వారి నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించిన రిపోర్టును సెంట్రల్ ఆఫీస్‌కి పంపించాలన్నాడు. రెవెన్యూ వసూళ్ళలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నాడు. పంచాయతీల బకాయిలను కూడా వసూలు చేయాలన్నాడు. ఎండలు పెరుగుతున్నాయని, విద్యుత్‌కి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ని అందించాలన్నాడు. డిసిలిస్టు పక్కాగా చేయాలని లేనిపక్షంలో చ్యలు తప్పవని ఆయన హెచ్చరించాడు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెక్నికల్ శేషాద్రిబాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున రేబాల నుండి టిడిపి,జనసేన,బిజెపి మెటార్‌బైకు ర్యాలీ



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి టిడిపి,బిజెపి,జనసేన నాయకులు భువనేశ్వరం మురళీ కృష్ణా మిత్ర మండలి నేతృత్వంలో భారీ మోటార్ బైకు ర్యాలీ నిర్వహించారు.టిడిపి,బిజెపి,జనసేన నాయకులు పెద్దఎత్తున జెండాలు పట్టుకొని టోల్ గేటు వరకు ర్యాలీగా వెళ్లారు.టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్ధి ప్రశాంతిరెడ్డి, టిడిపి జాతీయ అధికారప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి టాప్‌లోని జీపులో ప్రజలకు అభివాదం చేస్తు సాగారు. నాయకులు,కార్యకర్తలు,యువకులు పెద్దఎత్తున బాణా సంచిని కాలుస్తు టోల్‌ప్లాజా వారకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి టిడిపి నాయకులు మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య , పెన్నా డెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ య(ం)రెడ్డి గోవర్దన్‌రెడ్డి ,బత్తల హరికృష్ణా , వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఏటూరు శివ రామకృష్ణారెడ్డి, వల్లూరు రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు టెంకాయల సుధాకర్, బుచ్చి కార్పోరేటర్ జూగుంట కళ్యాణ్ , ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సుమలత,నాయకులు జూగుంట పురుషోత్తమ్,ఇమ్మడి శెట్టి గోవిందయ్య,బండ్ల కొండయ్య, తాళ్ళ నరసింహస్వామి, రేబాల నాయకులు భువనేశ్వరం మురళీకృష్ణా,గుత్తా శ్రీనివాసులు,కిషోర్,బిజెపినాయకులు రామిశెట్టి మురళీ,కాసా శ్రీనివాసులు,మాచవరం శ్రీనివాసులు, జనసేన నాయకులు మాదవ్,ప్రసాద్ రేబాల నాయకులు శ్రీనివాసులురెడ్డి, టిడిపి మైనార్టీనాయకులు బచ్చాబాయి,సర్దార్,షబ్బీర్,అక్తర్ ,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేసన్ ను తనిఖీ చేసిన ఎస్పీ డాక్టర్ కే. తిరుమలేశ్వర్‌రెడ్డి



**వరికుంటపాడు,మార్చి 26,ప్రభాతవార్త** : ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి మంగళవారం వరికుంటపాడు పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.అలాగే బోగ్యంవారిపల్లి వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టు ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ మే 13 న సాధారణ ఎన్నికలు జరుగను న్నాయనీ,ఈ నెల 16 న ఎన్నికల కోడ్ అమలులో ఉందనీ తెలిపారు.మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో భాగంగా 26 ఫ్లయింగ్ స్వాడ్ టీం లను ఏర్పాటు చేశామనీ అలాగే 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనీఖీలు చేపడుతున్నామనీ తెలిపారు.24 గంటల పాటు ఈ చెక్ పోస్టులు పని చేస్తాయనీ ఎటువంటి ప్రజలకు భయందోళనలకు గురిచేసేవి కానీ లేదా మభ్యపెట్టే వస్తువుల తీసుకురావడం ను అడ్డుకోవడం కోసం ఈ చెక్ పోస్టులు పని చేస్తాయనీ తెలిపారు.ఈ కార్యక్రమములో కావలి డిఎస్పీ వెంకటరమణ,ఉదయగిరి సిఐ వేల్పుల గిరిబాబు,ఎస్సై తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో భారీ చేరికలు



**కందుకూరు,మార్చి26,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని 5వ వార్డు బృందావనం ప్రాంతానికి చెందిన పలు బీసీలు,ఎస్టీ కుటుంబాలు సోమవారం రాత్రి వైసీపీని వీడి తెలుగుదేశం,జనసేన,బిజెపి అమ్మడి అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీలో చేరారు.వారందరికీ నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరడం సంతోషంగా ఉందని,ప్రతి ఒక్కరూ పార్టీ గెలుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అలాగే పాత,కొత్త నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని సూచించారు.కష్టపడిన వారందరికీ రాబోయే ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు,దాసరి ప్రమోద్,గేరా నరేష్,కోటేశ్వరరావు భానుచంద్రరావు,జంగాల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాదీనం

**వలేటివారిపాలెం మార్చి 26, ప్రభాతవార్త** వలేటివారిపాలెంలోని లింగసముద్రం రోడ్డులో నిర్వహిస్తున్న మద్యం షాపు నుంచి మంగళవారం అక్రమంగా తరలిస్తున్న 100మద్యం సీసీలను స్దానిక పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. సీఆర్‌పీ 102 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.అయితే సుమారు రూ.15వేలు విలువైన మద్యంకు సంబందించిన వ్యక్తులను కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్‌పోస్టులో నగదు పట్టివేత



**మనుబోలు, మార్చి 26, ప్రభాతవార్త** చెన్నై- కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై నెలూరు, తిరుపతి జిల్లా చెక్‌పోస్టు సరిహద్దుల్లో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు నగదును పట్టుకున్నారు. తిరుపతి జిల్లా కాళహస్తీకి చెందిన కరతం వినోద్‌కుమార్‌రెడ్డి శ్రీ కాళహస్తీ నుంచి రూ.7.58లక్షల నగదును ఎటువంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తుండగా ఆ నగదును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. నెల్లూరు రూరల్ డిప్యూటీ సూపరింటెండెంట్ వీరాంజనేయరెడ్డి, పొదలకూరు సర్కిల్ సీఐ రాంబాబు సమక్షంలో వివరాలను మంగళవారం ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున భారత్ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు చెక్‌పోస్టులో ఏఎస్సై షేక్ ముజీర్, హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, కానిస్టేబుల్ మాల్యాద్రి, హోంగార్డు అరుణలతో కలిసి తనిఖీలు చేస్తుండగా తనిఖీలు చేస్తుండగా ఈ నగదును పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వలన రూ.50వేలకు మించి నగదును తగిన రసీదు, పత్రాలు లేకుండా తీసుకొని వెళ్ళకూడదని, ఎంసీసీ మోడల్ కోడ్ ఆఫ్ యాక్ట్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## ఎన్నికల నియమావళిని తప్పక అనుసరించాలి



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సెక్టోరియల్ అధికారులు ఎన్నికల నియమావళిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలకు సంబంధించిన పలు కీలక విషయాలతో పాటు ఈవీఎంలకు సంబంధించిన పూర్తి సమగ్ర సమాచారంపై వారికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28,30 తేదీల్లో పీఓలకు, ఏపీవోలకు ఎన్నికలకు సంబంధించి శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించి ముందుగా సెక్టోరియల్ అధికారులు పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి సెక్టోరియల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఒకటికి రెండు సార్లు నిశిత పరిశీలన చేపట్టి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మౌలిక వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలపై దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా సెక్టోరియల్ అధికారులు పోలీస్ శాఖతో కూడా సమన్వయం చేసుకుని సమిష్టిగా ఈ ఎన్నకలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఈవీఎంలపై పూర్తిస్థాయిలో సెక్టోరియల్ అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ ఆఫీసర్ , ఇందుకూరుపేట తహసీల్దార్ జి. రమేష్, బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఏఈఆర్‌వో , కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, తదితరులు ఉన్నారు. .

## ఉదయగిరి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన కాకర్ల సురేష్



**ఉదయగిరి,మార్చి26,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పలు ప్రాంతాల్లో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్ధి కాకర్ల సురేష్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఉదయగిరిలోని హైస్కూల్ గ్రౌండ్‌ను పరిశీలించిన ఆయన సమావేశాలకు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితులపై పలువురు నాయకులతో చర్చించారు.ఉదయగిరి పట్టణంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామని,రాబోయే రోజుల్లో ఉదయగిరి పట్టణానికి చెందిన పలువురు ముఖ్యనేతలు తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు ఆయన తెలిపారు.కార్యకర్తలతో,నాయకులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు పట్టుదలతో ప్రతిఒక్కరూ కృషి చేసే విధంగా కార్యచరణరూపొందించామన్నారు.ఉదయగిరి నియోజకవర్గ ప్రాంతానికి చెందిన ప్రజలకు నిజాలు తెలియాల్సిన వచ్చిందని గడిచిన కొన్ని సంవత్సరాలు నుండి కొన్ని పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుకున్నాయేకానీ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కనీసం వారు చేసింది చెప్పుకోవడానికి కూడా ఏమిలేదని ఆయన అన్నారు.రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉదయగిరి అభివృద్ధి జరగబోతోందని,ప్రజలు ప్రత్యేక్షంగా చూస్తారని ఆయన అన్నారు.ఆయన వెంట తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

## ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన ఎస్పీ



**ఉదయగిరి,మార్చి26,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, చెక్‌పోస్టుల పనితీరు,సిబ్బంది సమన్వయంతో ఎలా పనిచేయాలని అనే అంశాలపై సూచనలు ఇచ్చామన్నా రు.అలాగే చెక్‌పోస్టులలో సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా పరిశీలించానన్నారు.ఎన్నికల సమయంలో జిల్లాలోకి అక్రమ మద్యం,అక్రమ నగదు రవాణా కాకుండా గట్టి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.అసాంఘీక కార్యక్రమాలకు ఎవ్వరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సూచనలు,సలహాలు తీసుకోవాలని సూచించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉదయగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేల్పుల గిరిబాబు,ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి,దుత్తలూరు ఎస్సై ఉమామహేశ్వరరావు,వరికుంటపాటు ఎస్సై తిరుపతయ్య,ఉదయగిరి స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**మర్రిపాడు,మార్చి26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమ ంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోరాష్ట్రం స్వర్ణయుగం దిశగా సాగుతోందని ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు మళ్ళీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి కి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం ఏపిలగుంటలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలతో ఆయన ముఖా ముఖి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ కాలంలో విద్యాభివృద్ధికోసం ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని దీంతో గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులెందరో చదువుకున్నారన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఫీజు రీయంబర్స్‌మెంట్‌తోపాటు విద్యావస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో రైతన్నలకోసం సాగునీటి ప్రాజెక్టల విషయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భవిష్యత్తును ఆలోచించి నిర్ణయాలు తీసుకునేవారని ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రెండుసార్లు శిలాఫలకాలు వేసి కూడా పనులు చేయలేకపోయారని , 2004లో ముఖ్యమంత్రి అయిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి మెట్ట ప్రాంతాల వారికోసం వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన కుమారుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిచేసి ఇటీవలే ప్రారంభించి సాగునీటిని అందజేయడం జరిగిందని ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వలన మన ప్రాంతానికి పెద్దగా ఉపయోగం ఉండదని తెలంగంతో సోమశిల హైలెవల్‌కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రాజెక్ట్ పనులు సాగుతున్నాయని, దీని ద్వారా సోమశిల జలాశయం నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో ఇది పూర్తయి ప్రతి ఒక్కరికి సాగునీరు అందుతుందన్నారు. ఈప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేసేందుకు మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిలను అత్యధిక మోజార్టీలతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బి.సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులునాయుడు, స్టేట్ సేవాదళ్ కార్యదర్శి ఎం.కృష్ణప్రసాద్‌రెడ్డి, ఏపిలగుంట ఎంపిటిసి సభ్యులు ఎం.హజరత్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు..

## సేవా కార్యక్రమాల ప్రధాత వీపీఆర్




**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 103 వాటర్ ప్లాంట్లను నిర్మించి, వాటి మెయింటెనెన్స్‌ని ఆయన చూస్తున్నాడని, దాంతో తిరుమలకి సంబంధించిన ఆసుపత్రికి క్యాన్సర్ రోగుల కోసం కోట్లాది రూపాయాలు వెచ్చించి అత్యాధునిక పరికరాలను అందచేశాడని, శ్రీశైలంలో రూ.12 కోట్లతో బంగారు రథాన్ని, నెల్లూరు నగరంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలకు ప్రతి ఏడాది నిర్వహిస్తాడని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి దేవుళ్ళందరూ ఒక్కటేననే ఆలోచనతో ఎనలేని సేవ, ధార్మిక కార్యక్రమాలను చేస్తున్నాడని, విజయసాయిరెడ్డి ఏనాడైనా, కనీసం నీ సొంత ఊరు అయిన తాళ్ళపల్లిలోనైనా ఒక్క సేవా కార్యక్రమానైనా చేపట్టని నువ్వా వీపీఆర్‌ని విమర్శించేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, విజయసాయిరెడ్డిపై ధ్వజమెత్తాడు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయసాయిరెడ్డి నాకు సొంత ఇళ్ళు లేదని చెపుతూ విశాఖపట్నంలో రూ.150కోట్లతో ఇళ్ళు నిర్మించాడన్నాడు. అలాగే హైదరాబాద్‌లో ఆయన నివసిస్తున్న ఇల్లు ఒక ఎకరంలో ఉంటుందని తెలిపాడు. ఆదాని డిస్టిలరీస్ కంపెనీకి చీప్ లిక్కర్ తయారు చేసే కంపెనీకి జగన్‌తో బ్రోకరైజ్ చేశాడని ఆనం ఆరోపించాడు. ఆ చీప్ లిక్కర్ వల్ల ఎన్ని కుటుంబాల్లోని తాళిబొట్లు తెగిపోయాయని, దీంతో ఎంతో మంది అక్కా చెల్లెళ్ళు విధవరాళ్ళు అయ్యారన్నాడు. నెల్లూరులో నువ్వు తిరగాలంటే మా అక్కా చెల్లెళ్ళకి క్షమాపణలు చెప్పాలన్నాడు. నవంబర్ 2022న పెనాక శరత్‌చంద్రారెడ్డిని మద్యం విషఫయంలో నువ్వు డిల్లీలో ఆయన మీద కేసు నమోదు కావడంతో ఆదాని డిస్టిల్లరీస్‌కి లిక్కర్‌ని ఆపేసిందని, శరత్‌చంద్రారెడ్డిని కేసులో ఇరికించింది నువ్వు కాదాని ప్రశ్నించాడు. విజయసాయిరెడ్డి దొంగ, మోసగాడని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా అనే సంస్థ చెప్పిందని, ఆ సంస్థ పార్లమెంటులో లేఖని పాస్ చేసి ఇతను వెదవని వారు చెప్పారన్నారు. గతంలో వివేకానందరెడ్డి కేసును వాదించే లాయర్‌తో చెప్పి, సీఎ నుంచి నన్ను తొలగించవద్దని కేసు వేయించాడని ఆనం చెప్పాడు. బ్రెజిల్ ప్రధానికి ట్వీట్ పెట్టానని, అది తప్పాని అన్నాడని, ఆయనతో డ్రగ్స్ లావాదేవీలు నడపబట్టే ఆయనకి ట్వీట్ పెట్టావని వెంకటరమణారెడ్డి అన్నాడు. ఇతర దేశాల ప్రెసిడెంట్లకి కూడా ట్వీట్లు పెట్టొచ్చుకదాని ఆయన ప్రశ్నించాడు. బ్రెజిల్‌ని వచ్చిన కంటైనర్ కమ్మ సామాజిక వర్గం అది సీబీఎన్‌ని చెందిందని అన్నావని, జగన్ కేసుల్లో నిమ్మగడ్డప్రసాద్, రూ.147కోట్లతో భారతక్కతో సాక్షిపత్రికకి వరప్రసాదరావు లావాదేవీల్లో, ఎంఆర్ సత్యనారాయణ లగడపాటి రాజగోపాల్‌రెడ్డిలతో వద్ద డబ్బు తీసుకుంటే అప్పుడు కమ్మ సామాజికవర్గం గుర్తురాదాన్నాడు. డ్రగ్స్ కేసుల్లో ఆ కమ్మ కుటుంబాల్లోని యువకులని ఇరికించావన్నాడు. విజయసాయిరెడ్డి వచ్చాడు మీ ఆస్తులను జాగ్రత్తగా చేసుకుంటూ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో భూముల వివరాలను చూసుకుంటూ ఉండాలని ఆయన హెచ్చరించాడు. పొలాలను మనకు తెలియకుండానే స్వాధీనం చేసుకుంటాడన్నాడు. నెల్లూరు తన సొంత ఊరు అంటున్నాడని నెల్లూరు ఏమి చేశావని, నెల్లూరులోని వీఆర్సీ కాలేజీకి ఒక్క బెంచీ ఇచ్చావని ఆయన ప్రశ్నించాడు. రాజశేఖర్‌రెడ్డి, వివేకానందరెడ్డి చావులకు కారణం జగన్, విజయసాయిరెడ్డిలేనని ఆరోపించాడు. చంద్రబాబు చేసింది వెన్నుపోటు అయితే మీరు హత్యలాని వెంకటరమణారెడ్డి ఏదిఏమైనా నెల్లూరు ప్రజలారా ఒక్కసారి విశాఖపట్నంలో రిషి కొండని గుర్తుచేసుకుని, మీ ఆస్తులను, పొలాలను, తాళిబొట్టులను సైతం జాగ్రత్త చేసుకోవాలని లేకపోతే విజయసాయిరెడ్డి సొంతం నాకేస్తాడన్నాడు. సొంత ఊరికే ఏమి చేయలేనోడు, మన నెల్లూరుకి ఏమి చేస్తాడని, రానున్న ఎన్నికల్లో వీపీఆర్‌కి ఓటు వేసి విజయసాయిరెడ్డిని ఇంటికి సాగనంపాలన్నాడు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నీ తండ్రి లాగా హుందాతనంగా రాజకీయాలు చేయాలని హితవు పలికాడు. సికిందర్‌రెడ్డి పాల్గొన్నాడు.

## వామ పక్ష నేత చంద్రారెడ్డితో వైయస్సార్సీపీ నేతల భేటి



**నెల్లూరు రూరల్,మార్చి26,ప్రభతవార్త:** సీపీఐ(ఎం) సీనియర్ నేత శ్రీ చంద్రారెడ్డితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు,నెల్లూరు ఎంపీ అభ్యర్థి శ్రీ విజయసాయి రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి ఖలీల్ అహ్మద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ మేరకు పట్టణంలోని శాంతి నగర్ లో చంద్రారెడ్డి నివాసంలో ఆయనను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడిన నేతగా చెంద్రారెడ్డి ఈ ప్రాంతానికి సపరిచితులేనని అన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరిగిందని అన్ని వర్గాల వారు బలంగా నమ్ముతున్నారని,ఈ మేరకు పార్టీలతో సంబంధం లేకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమాలతో పేదల బ్రతుకుల్లో మార్పు వచ్చిందని చంద్రారెడ్డి నమ్ముతున్నారని తమతో చెప్పారని,ఈ మేరకు ఆయన మద్దతు తప్పక లబిస్తుందని ఆశిస్తున్నామని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

## పార్టీ కార్యాలయంలో వినయ్‌రెడ్డిని సత్కరించిన నాయకులు



**ఉదయగిరి,మార్చి26,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్‌రెడ్డిని షావుకార్ మహ్మద్ రియాజ్,షావుకార్ మహ్మద్ సలీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఉదయగిరి మండలంలో వైయస్సార్‌సీపీ విజయానికి కృషిచేస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మూలే వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్‌సీపీ పార్టీలో చేరడం జరిగింది.మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,అక్కి భాస్కర్‌రెడ్డి,వైసీపీ నాయకులు అక్కుల్‌రెడ్డి,వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీపిఆర్ దంపతులకు మద్దతు తెలిపిన ముస్లింలు



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి, టీడీపీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులై వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకి మద్దతుగా రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ సమీ హుసేనీ ఆధ్వర్యంలో కోవూరుకు చెందిన దాదాపు 500మంది ముస్లిం మైనార్టీ నేతలు, మహిళలు మంగళవారం మర్యాదపూర్వకంగా, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు రానున్న ఎన్నికల్లో గెలవాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గ తెదేపా అభ్యర్ధి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నగరంలోని వేదాయపాళెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో, ఆ కార్యాలయానికి ఇలు నగరానికి చెందిన పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు, సర్వేపల్లి నియోజకవరానికి చెందిన వేలాదిమంది కార్యకర్తలు తరలివచ్చారు. బొక్కేలు అందచేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇదే సందర్భంలో పార్టీ కార్యకర్తలు సోమిరెడ్డిని గజమాలతో సత్కరించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, కుటుంబసభ్యుల మధ్య భారీ కేకుని కట్ చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో గజమాలను వేసి, శాలువా కప్పి, సన్మానించాడు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అందువల్ల ఇదే ఉత్సాహంతో సర్వేపల్లిలో తాను భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యకర్తలకి ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలబడి సమస్యలు పరిష్కరిస్తానన్నాడు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.